నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో హాజరైన జనం

పట్టణమంతా తెలంగాణ పాటలు, నినాదాలు, నృత్యాలు

పులకించిన సింగరేణి గడ్డ.. గులాబీ శ్రేణుల్లో మరింత జోష్

## కొత్తగూడెం సభ..

# సూపర్ సక్సెస్



కేసీఆర్ ప్రసంగాన్ని శ్రద్ధగా వింటున్న ప్రజలు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయం కోసం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభ భారీ సక్సెస్ అయింది. టీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ముఖ్య అతిథి సీఎం కేసీఆర్ ప్రసంగం అందరినీ ఆలోజింపజేసింది. తెలంగాణ ఏర్పడకముందు కొత్తగూడెం ప్రాంతం ఏ తవిధంగా ఉందో, రాష్ట్రం వచ్చాక నియోజకవర్గం ఏయే రంగాల్లో ఎంత పురోగభివృద్ధి సాధించిందో అంకెలతో సహా చెప్పడంతో సభికులు ఎంతో ఆసక్తిగా విన్నారు. సింగరేణి ఎంత గణనీయమైన అభివృద్ధిని సాధించిందో చెప్పడాన్ని ప్రజలు సావధానంగా ఆలకించారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి కంపెనీకి, ఈ ప్రాంతానికి జరిగిన నష్టాన్ని, వారు చేసిన అన్యాయాన్ని వివరించారు. దీంతో సభకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఈ అంశాలపై సభ అనంతరం చర్చించడం విశేషం.

### ఉదయం నుంచే వేచి ఉన్న జనం..

తమ అభిమాన నాయకుడు, రాష్ట్ర రథసారథి కోసం వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రకాశం స్టేడియానికి చేరుకున్నారు. ఉదయం పది గంటల నుంచే ఆయన కోసం ఎదురుచూశారు. డప్పు వాయిద్యాల నడుమ పల్లె, పట్టణ ప్రాంతాల నుంచి ప్రజలు రావడంతో కొత్తగూడెంలోని సూపర్‌బజార్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్, పోస్టాఫీస్ సెంటర్, హెడ్డాఫీస్ సెంటర్, విద్యానగర్ తదితర ఏరియాల వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. తెలంగాణ పాటలతో యువతీ యువకులు, మహిళలు కేరింతలు కొడుతూ రోడ్లపై నృత్యాలు చేశారు. బంజారా నృత్యాలు, బ్యాండ్ మేళాలతో కొత్తగూడెంలో మార్మోగిపోయింది. డీజే సౌండ్‌తో తెలంగాణ పాటలు హోరెత్తించాయి. అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలోనే జనం రావడం టీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నిండింది. సీఎం కేసీఆర్ వేదికపైకి చేరుకోగానే తెలంగాణ ఉద్యమకారుడు హుస్సేన్ కేసీఆర్ చేతికి దట్టి కట్టి ఆశీర్వచనం తీసుకున్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను వెంట తీసుకొచ్చి సీఎం కేసీఆర్‌ను చూపించడంతో పిల్లలు సంబురపడ్డారు.

### అలంరించిన ధూంధాం..

తెలంగాణ అంటేనే ఆటాపాట. అందుకు తగ్గట్లుగానే బీఆర్ఎస్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధూంధాం కార్యక్రమం సభికులలతో హుషారెత్తించింది. గాయని మధుప్రియ పాడిన పాటలకు యువకులు గులాబీ జెండాలు చేతపట్టి జోష్ నింపారు. మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీలు శాంతి, సోన, కౌన్సిలర్లు పాదం కలుపుతూ ఆడి పాడారు. కార్యకర్తలు సిటీ కొడుతూ సందడి చేశారు.



సీఎం కేసీఆర్‌కు కరచాలనం చేస్తున్న పెద్దమ్మగుడి ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ భూక్యా చందూనాయక్

### ప్రజలకు మంచినీళ్లు, మజ్జిగ పంపిణీ

బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు ఎవరూ ఊహించని రీతిలో జనం హాజరయ్యారు. దీంతో సభ సూపర్ సక్సెస్ అయింది. అధిక సంఖ్యలో జనం వచ్చినప్పటికీ అందరికీ దాహార్తిని తీర్చేందుకు మంచినీళ్లు, మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభా ఏర్పాట్లు బాగున్నాయంటూ వద్దిరాజు రవిచంద్రను సీఎం కేసీఆర్ అభినందించారు. సభకు కొత్తగూడెం, భద్రాచలం, పినపాక, ఇల్లెందు, అశ్వారావుపేట బీఆర్ఎస్ అభ్యర్థులు వనమా వెంకటేశ్వరరావు, తెల్లం వెంకట్రావ్, రేగా కాంతారావు, హరిప్రియానాయక్, మెచ్చా నాగేశ్వరరావులతోపాటు రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, టీబీజీకేఎస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్‌రావు, దిండిగల రాజేందర్, కాపు సీతాలక్ష్మి, కోనేరు సత్యనారాయణ (చిన్ని),జేవీఎస్ చౌదరి, బాదావత్ శాంతి, భూక్యా సోన, బీ.వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, తొగరు రాజశేఖర్, మోరె భాస్కర్, బండి రాజు గౌడ్, హుస్సేన్, గూడెల్లి యాకయ్య, ఎస్కే ఇమ్రాన్, గుంపుల మహేశ్, మంతపూరి రాజుగౌడ్, మధుసూదన్, రాము పాల్గొన్నారు.

### భారీగా తరలివెళ్లిన జనం

రామవరం/ చుంచుపల్లి/ పాల్వంచ, నవంబర్ 5 : కొత్తగూడెంలో ఆదివారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు సింగరేణి కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో అధికసంఖ్యలో కార్మికులు కదం తొక్కారు. ర్యాలీగా రామవరం నుంచి సభా ప్రాంగణం వరకు జయహో కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. రామవరం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు కౌన్సిలర్ మోరె రూపా ఆధ్వర్యంలో బారీగా జనాన్ని తరలించారు. బీఆర్ఎస్ చుంచుపల్లి మండల అధ్యక్షుడు అబ్దుల్ ఉమర్ ఆధ్వర్యంలో సుమారు 10వేల మందితో సభాప్రాంగణానికి చేరుకున్నారు. పాల్వంచలోని నెహ్రూనగర్ 14వ వార్డు, పాల్వంచలోని దమ్మపేట సెంటర్ నుంచి, ఇందిరాకాలనీ, పాల్వంచ లక్ష్మీదేవిపల్లి నుంచి, పాల్వంచ ఇందిరా కాలనీ నుంచి వివిధ వాహనాల్లో సభకు తరలివెళ్లారు.



సభకు బయలుదేరిన బాబూక్యాంపు ఎంపీటీసీ కూసన వీరభద్రం, ప్రజలు



టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సభకు వెళ్తున్న కార్మికులు



పాల్వంచ నెహ్రూనగర్ నుంచి సభకు తరలివెళ్తున్న నాయకులు

# కేసీఆర్‌ది సంక్షేమ రాజ్యం

సభా ప్రాంగణంలో అభిప్రాయాలు పంచుకున్న ప్రజలు

రామవరం, నవంబర్ 5: కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. సభకు తరలివచ్చిన ప్రజలను 'నమస్తే' పలుకరించగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

### మాకు పోడు పట్టాలిచ్చిన దేవుడు కేసీఆర్..



ముఖ్యమంత్రి కేసీఆర్ మాకు పోడు పట్టాలు ఇచ్చారు. ఆయన మాకు దేవుడికంటే ఎక్కువ. పోడు పట్టాలతోపాటు రైతుబంధు, రైతు బీమాలను అందించారు.. మేమంతా కేసీఆర్ వెంటే ఉంటాం. ఎవ్వరెన్ని మాటలు చెప్పినా మా ఓటు మాత్రం కారు గుర్తుకే. కేసీఆర్ కాకుండా మరెవ్వరు వచ్చినా ఇలాంటి పథకాలు అందవు. అమలుచేయలేరు.

– బుచ్చా వెంకటేశ్వర్లు, బంగారుచెలక

### బీఆర్ఎస్‌తోనే మైనార్టీల సంక్షేమం..

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమైంది. షాదీముభారక్ పథకం మాకు వరంలా మారింది. గతంలో ఎప్పుడూ ఇంతటి అద్భుత పథకం లేదు. మా ఇళ్లలో కుమార్తెల వివాహాల సమయంలో ఆర్థిక ఇబ్బందులు తప్పాయి. రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా ఇస్తున్నారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నారు.



– అబ్దుల్ హాదీ, పాల్వంచ

### సీఎం కేసీఆర్ వల్లనే కొడుకుకి ఉద్యోగం..



సింగరేణిలో పనిచేస్తున్న నా భర్త కరోనాతో మరణించాడు. దీంతో సీఎం కేసీఆర్ మాకు రూ.15 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మా కుటుంబానికి అండగా నిలిచారు. అంతేకాకుండా ఆరు నెలల్లోనే మా కుమారుడికి నా భర్త ఉద్యోగాన్ని ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకున్నారు. మా ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న కేసీఆర్ వెంటనే మేమూ ఉంటాం.

– భూలక్ష్మి, రామవరం

### కేసీఆర్ ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదు..

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందని ఇల్లు లేదు. ప్రతి ఇంటికీ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరుతూనే ఉంది. మా అమ్మమ్మకి ఆసరా పింఛన్ ఇస్తున్నారు. రామరాజ్యం గురించి విన్నాం. కానీ కేసీఆర్ సంక్షేమ రాజ్యాన్ని మాత్రం ప్రత్యక్షంగా చూస్తున్నాం. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే ఇలాంటి పథకాలు మళ్లీ వస్తాయి.



–డీ.రేవతి, 4 ఇంక్లైన్, కొత్తగూడెం

### ప్రతి నెలా ఆసరా పింఛన్ అందుతోంది..



సీఎం కేసీఆర్ ఇచ్చే ఆసరా పింఛన్ నాకు ప్రతి నెలా అందుతోంది. ఒక అన్న తన చెల్లికి ఎలా భరోసాగా ఉంటాడో సీఎం కేసీఆర్ కూడా నాకు అంతే భరోసాగా నిలుస్తున్నారు. నా కుటుంబం కోసం ప్రతి నెలా పింఛన్ పంపుతున్నారు. మునుపటి పాలకులు ఎవ్వరూ ఇలాంటి పింఛన్ ఇవ్వలేదు. అలాగే, నాకున్న ఖాళీ స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు కూడా ఇస్తామన్నారు. మళ్లీ కేసీఆరే రావాలి.

– హేమాద్రి పద్మావతి, మధురబస్తీ, కొత్తగూడెం


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

PLOT FOR SALE



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

WANTED

jobs
Apply Now!

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.

NT-320244-All

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616